


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 12 ఫిబ్రవరి 2026 - పేజీలు 8


## శివరాత్రికి ఏర్పాట్లు

# సిద్ధం చేయాలి



గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని శివాలయాల్లో భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామి వారిని దర్శించుకునేలా దేవదాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖలను సమన్వయం చేసుకుంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందస్తుగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి జిల్లాలోని శివాలయాల వద్ద మహాశివరాత్రి పర్వదినం ఏర్పాట్లు పై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, మున్సిపల్, ఆర్ అండ్ బీ, వైద్య

> చేబ్రోలులోని బాల కోటేశ్వర స్వామి దేవస్థానం, పెదకాకానిలోని భ్రమరాంబా మల్లేశ్వర స్వామి దేవస్థానంతో పాటు అన్ని శివాలయాల వద్ద గత సంవత్సరం శివరాత్రి పర్వదినం రోజు వచ్చిన భక్తుల సంఖ్యకి రెండింతల అదనంగా అంచనాలతో అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారం చేయాలన్నారు జిల్లా కలెక్టర్ అన్సారియా.

వివరాలు 3లో...



## ప్రభుత్వ కార్యాలయాల సర్వీస్ చార్జీలు

# వసూళ్లకు చర్యలు తీసుకోండి

### అధికారులకు ఆదేశించిన నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన సర్వీస్ చార్జీల బకాయిలు చెల్లించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో వివిధ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అధికారులతో సర్వీస్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక సమావేశం అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని సౌత్ సెంట్రల్ రైల్వే, పోస్టల్, సెంట్రల్ ఎక్సైజ్, ఇన్కంటాక్స్, మిలటరీ, నెహ్రూ యువ కేంద్రం, స్పైసెస్ బోర్డ్,

మిగతా 3 లో..

## స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగులు సేవలు సమతుల్యంగా వినియోగించుకోవాలి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జిల్లాలో స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగులు సేవలు సమతుల్యంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి ఆక్షర ఆంధ్ర, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పై ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి లేకుండా, పని వేళల్లోనే సర్వేలు నిర్వహించేలా పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే మినహా శెలవు దినాల్లోను, హార్డ్ అవర్స్ లోను పనుల నిర్వహణ పట్ల

మిగతా 3 లో..

## పోలింగ్ కేంద్రాల వారీగా

### రాజకీయ పార్టీల సమావేశంలో ఈఆర్ఓ చల్లా ఓబులేసు

# బూత్ లెవల్ వివరాలివ్వండి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)లో భాగంగా ఎలక్ట్రోల్ మ్యాపింగ్ విషయంలో రాష్ట్రంలోని ఇతర అర్బన్ నియోజకవర్గాలతో పోలిస్తే 95 గుంటూరు తూర్పు, 94 పశ్చిమ నియోజకవర్గాల్లో 52 శాతంకి పైగా మ్యాపింగ్ జరిగిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఈఆర్ఓ, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం జిఎంసి ప్రధాన

3 లో

# అంకిత భావానికి అందిన అందలం



### - పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా క్రోసూరి పూర్ణచంద్రరావు - హర్షం ప్రకటించిన పలువురు నాయకులు

**పెదకాకాని మేజర్ న్యూస్:** నిబద్ధతతో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీలో మంచి గుర్తింపు ఉంటుంది అనేదానికి పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్రోసూరి పూర్ణచంద్రరావు నియామకమే ఒక నిదర్శనం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ పిలుపు మేరకు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన క్రోసూరి పూర్ణచంద్రరావు ఒక సామాన్య కార్యకర్తగా తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తూ వచ్చారు నియోజకవర్గాలు మారిన నాయకులు మారిన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పలు ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పాటుపడ్డారు తరాలు మారుతున్న అందరిని సమన్వయ పరుచుకొని స్థానిక సంస్థల ఎన్నికల మొదలు అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీ నిర్దేశించిన నాయకుల గెలుపు కోసం పనిచేసిన అనుభవం ఆయన సొంతం బిసి సామాజిక వర్గానికి చెందిన క్రోసూరి పూర్ణచందర్రావు తెలుగుదేశం పార్టీ విజయంలో ఎప్పుడు బీసీల పాత్ర ఉండాలని ఆకాంక్షించేవారు పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పనిచేసే

3 లో

## జిఎంసి అనుమతి పొందిన ప్లాన్ మేరకే

# నిర్మాణాలు జరగాలి



### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

03 పేజీలో

# కనీస వేతనం అమలు చేయాలి

- శంకర్ నారాయణ అనే హెచ్ ఆర్ ఉద్యోగి బెదిరిస్తున్నారు
- మంచినీళ్ళు తాగేందుకు కూడా లోపలికి రానివ్వటం లేదు
- మూడవ రోజు కొనసాగుతున్న సాగర్ సిమెంట్స్ కార్మికుల సమ్మె



ఫ్యాక్టరీ మెయిన్ గేటు వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** రోజుకు మాకిచ్చే వేతనం రూ.470,560 లు నెల్లో నాలుగు ఆదివారాలు సెలవులు తీసివేసి 26 రోజులకు సుమారు 12 వేలు వరకు వేతనం ఇస్తున్నారని.. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ రోజుల్లో భర్త,భార్య ఇద్దరు పిల్లల కుటుంబానికి ఈ జీతం ఏమి సరిపోతుందని మీరిచ్చే జీతం సరిపోవటం లేదని, వేతనాలు పెంచాలని అడుగుతుంటే మిమ్మల్ని శత్రువులు చూసినట్లు చూస్తూ మెయిన్ గేటు వద్ద లోపల మంచినీళ్ళు కూడా తాగనివ్వటం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం లోని శ్రీనగర్ సాగర్ సిమెంట్స్ కాంట్రాక్ట్, సివిల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేతనాలు పెంచాలంటూ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం మూడో రోజుకు చేరుకుంది.ఫ్యాక్టరీ మెయిన్ గేటు ఎదురుగా బైఠాయించిన కార్మికులు తమ సమ్మెను కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా కార్మికుల ప్రతినిధులు మాట్లాడుతూ వేతనాలు పెంచాలని మా న్యాయమైన కోర్కె కొరకు విధులు బహిష్కరిస్తే ఇంతవరకు యాజమాన్యం వద్ద నుండి ఎలాంటి స్పందన లేకపోగా బీహార్, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన రోజు వారీ కూలీలను తీసుకొచ్చి పని చేయిస్తూ 450 మంది కార్మికుల పొట్ట కొడుతున్నారని వారు వాపోయారు.మాకు రోజువారీ రూ.560,470 లు ఇస్తూ సెలవు రోజుల్లో జీతం లో కోత విధిస్తున్నారని, సెలవులు పోను వచ్చే 12,13 వేలు జీతాలు 4,5 గురు ఉన్న కుటుంబాలకు ఏలా సరిపోతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.మూడేళ్ళు నుండి ఇప్పటికీ సుమారు 20 సార్లు వేతనాలు పెంచాలంటూ వినతిపత్రాలు ఇస్తునే ఉన్నామని,అర్జీ ఇచ్చినప్పుడల్లా హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ లో మేనేజర్ శంకరనారాయణ రెడ్డి తన కార్యాలయానికి పిలిపించి సుమారు 3,4 గంటల పాటు నిలబెట్టి జీతాలు పెంచాలా ? అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడి పంపించివేస్తాడని కార్మికులు ఆరోపించారు.శంకరనారాయణరెడ్డి అనే ఉద్యోగి మాకు వేతనాలు పెంచనీయకుండా మా పొట్టలు కొడుతున్నాడని కార్మికులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఫ్యాక్టరీ మెయిన్ గేటు ఎదురుగా కూర్చున్న మిమ్మల్ని ఫ్యాక్టరీ కాంపౌండ్ నుంచి బయటకు వెళ్ళాలని పోలీసులు బెదిరిస్తున్నారని కార్మికులు ఆరోపించారు.కనీసం ఇప్పటికైనా మా ఆవేదన ను మన్నించి యాజమాన్యం మానవత్వం తో మాకు వేతనాలు పెంచి మా కుటుంబాలను ఆదుకోవాలని, కనీసం వేతనం రోజుకు రూ.800 లు ఇవ్వాలని ఈ సందర్భంగా కార్మికులు యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, యాజమాన్య మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు.



## శివరాత్రి బ్రహ్మోత్సవాలపై ఆలయ సిబ్బందితో సమీక్ష సమావేశం

**పెదకాకాని మేజర్ న్యూస్:** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లపై ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ బుధవారం మధ్యాహ్నం కార్యాలయం నందు సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించినారు.మహా శివరాత్రి పర్వదినం రోజున భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై ప్రముఖంగా చర్చించారు. శ్రీ స్వామివారికి జరుగు సేవలు, కళ్యాణము, రథోత్సవము, తెప్పోత్సవము తదితర అంశాలపై ఆలయ అర్చక స్వాములకు తగు సూచనలు చేసినారు. విధుల నందు నిర్లక్ష్యంగా ప్రవర్తించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకొనుట జరుగునని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చక స్వామి, ఉప ప్రధాన అర్చక స్వాములు, అర్చకులు, వేద పండితులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## సుందరయ్య కాలనీలో కమీషనర్ పర్యటన



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణం లోని 28 వ వార్డు సుందరయ్య నగర్ కాలనీ లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబుతో కలిసి పరిశీలించారు. కాలువల పైన రోడ్ల పైన ఉన్న ఆక్రమణలను జెసిపి ద్వారా తొలగించారు. కాలువలు శుభ్రం చేసేందుకు వీలుగా ఉంచాలని, కాలువల పై నాపరాళు ళ్, దుకాణాలు వంటివి పెట్టి ఆక్రమణలు చేయవద్దని స్థానికులకు సూచించారు. ఆ ప్రాంతంలో మరమ్మత్తులకు గురైన చేతిపంపులను వెంటనే బాగుచేసి చేసి వాడుకలోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయా వీధులలో వెలుగని విద్యుత్ దీపాలను సరిచేయించారు. కాలువలలో పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు. పారిశుద్ధ నిర్వహణలో అలసత్వం వహించవద్దని, చెత్త సేకరణ సక్రమంగా జరిగే విధంగా చూడాలని, చెత్తను ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్, ఏఈ కళ్యాణ్, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# దింతెనపాడులో పొలం పిలుస్తుంది



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దింతెనపాడులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన నరసరావుపేట డాట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పత్తి పంట కాల అనంతరం, వాటి యొక్క కట్టెలను పొలంలోనే తగల బెట్టినట్లయితే భూమిలో ఉన్న పోషకాలు, సూక్ష్మజీవులు, ఆర్గానిక్ కార్బన్ తగ్గిపోతాయని అలాగాకుండా పత్తి కట్టెను తగల పెట్టకుండా షెడర్ యంత్రంతో సన్న ముక్కలు చేసుకుని డికంపోజర్ ఏ, డీకంపోజర్ బి లను కేజీ చొప్పున 200లీటర్ నీళ్లల్లో కలుపుకొని తైవాన్స్ స్ప్రే యర్ తో ఆ ముక్కల మీద పిచికారి చేసుకొని గొర్రుతో నేలలో కలుపుకోవాలని అలాగే శనగ పంట నుర్పిడి తరువాత ప్రత్తి పంటలో లాగానే చేసుకొని రోటోవేటర్ వేసుకున్నాట్లయితే, ఈ కట్టె కుళ్ళి దానిలోని పోషకాలు భూమిలోనికి చేరి తరువాత పంటకు బాగా ఉపయోగపడతాయని అంతేకాక భూ, భౌతిక, సూక్ష్మ జీవులు బాగా అభివృద్ధి చెంది నేల బాగా సారవంతమవుతుందని తెలిపారు. ఈ డికంపోజర్ ూా, దీ పొడులు, అమరావతి పరిశోదన కేంద్రం వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు, మండల వ్యవసాయ అధికారిని ూా . హరి ప్రసాద్ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కాంప్లెక్స్ ఎరువులను విత్తిన నెల రోజుల తరువాత వాడకూడదని, సూటి ఎరువులైన యూరియా 50కేజీ /ఎకరాకు, పోటాష్ 25కేజీ /ఎకరాకు 40-45రోజులపుడు ఒకసారి,, 60-65రోజులపుడు మరోసారి వేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనుపమ, బిలాల్, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.




## భావితరాల బంగారు భవిష్యత్తుకు జూట్ శిక్షణ

**అమరావతి మేజర్ న్యూస్:** భావితరాల బంగారు భవిష్యత్ కొరకు ఆరోగ్యకర సమాజాన్ని అందించేందుకే జూట్ బ్యాగ్,వస్తువుల తయారీలో శిక్షణ ఇవ్వనున్నట్లు ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అన్నారు.మండల కేంద్రమైన అమరావతిలో బుధవారం ల్యాంప్ సంస్థ,జన చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్, జూటుతో తయారుచేసే వివిధ రకాల వస్తువుల రెండు నెలల శిక్షణ కార్యక్రమాన్ని సాల్మన్ పాల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సాల్మన్ పాల్ మాట్లాడుతూ శిక్షణ పొందిన మహిళలు ఇంటి వద్ద నుండే జ్యూట్ వస్తువులను తయారు చేసుకోవచ్చని ఆవస్తువులను మార్కెటింగ్ చేయటం ద్వారా కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండవన్నారు.ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ప్రతి ఒక్కరూ ఇంటినుండే ప్లాస్టిక్ నిషేధించి జ్యూట్ బ్యాగులను ఉపయోగించుకోవాలని కోరారు.జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఈశిక్షణ ఎంతో దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ ప్రతినిధులు తురకా మంగయ్య,షేక్ బాజీ, గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధి తండు లక్ష్మణ్,జన చైతన్య సమితి ప్రతినిధులు వెలితోటి అనిల్ కుమార్,షేక్ లియాఖత్ ఆలీ, శిక్షకురాలు షేక్ జుబేదా తదితరులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు




**తెనాలి, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి నిర్మూలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం జాతీయ కుష్టు నిర్మూలన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక కొత్తపేటలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో లెప్రా సొసైటీ వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా, ఫైలేరియా శాఖల అధికారుల సమన్వయంతో కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెనాలి పట్టణ మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్పుడే దానిని నివారించగలమని అన్నారు. యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలుంటే వెంటనే ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని సకాలంలో చికిత్స అందితే దీనిని పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. కుష్టి వ్యాధిగ్రస్తులకు విశ్రాంత హెల్త్ సూపర్వైజర్ వీరయ్య దుప్పట్లు, టవల్స్ పంపిణీ చేయగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ భోజన వసతి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఫైలేరియా ఎస్ హెచ్ ఐ జి రవికుమార్, టి.బి. సూపర్వైజర్ రవికుమార్, లేప్రా సొసైటీ సాతిరి రమణయ్య, ఫైలేరియా సూపర్వైజర్ తిరువీధులశివరామ ప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ మున్నంగి రత్నాకరరావు, మైలా అప్పారావు , షేక్ బాషీద్, మలేరియా, ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

### స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగులు సేవలు

# సమతుల్యంగా వినియోగించుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

ఒత్తిడి చెయ్యవద్దు అని సూచించారు. సర్వేలు ప్రారంభం నుంచే నిర్దేశించిన లక్ష్యాలను అదిగమించేలా సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించటం ద్వారా చివరి సమయంలో ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. ఒత్తిడి లేకపోతే ప్రశాంత వాతావరణంలో నాణ్యమైన పనులు చేయగలరని చెప్పారు. స్వర్ణ గ్రామ, వార్డు ఉద్యోగులు అందరూ ఉన్నత విద్యావంతులని, వారికి సరైన మార్గ నిర్దేశనం చేయడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి పాల్గొన్నారు.



### జిఎంసి అనుమతి పొందిన

# ప్లాన్ మేరకే నిర్మాణాలు జరగాలి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో జిఎంసి నుండి అనుమతి పొందిన ప్లాన్ మేరకే నిర్మాణాలు జరగాలని, లేకుంటే చట్టపరమమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. బుధవారం ఇన్నర్ రింగ్ రోడ్, అమరావతి రోడ్, ప్రశాంతి నగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, ఇన్నర్ రింగ్ రోడ్ లో ప్లాన్ కి అనుగుణంగా భవనం నిర్మాణం లేకపోవడంపై సంబందిత టిపిబిఓ రామకృష్ణకి షోకాజ్ నోటీసు జారీ చేయాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ్ సచివాలయాల వారీగా నూతన నిర్మాణాలు జరిగే సమయంలోనే ప్లానింగ్ కార్యదర్శులు, అధికారులు నిర్దేశిత ప్లాన్ మేరకు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. బహుళ అంతస్తు భవనాలు సెట్ బ్యాక్స్, ర్యాంప్ లు, గ్రీనరీకి కేటాయింపు, డ్రైనేజి కనెక్షన్ వంటి నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ప్లానింగ్ కార్యదర్శులు ఎల్ఆర్ఎస్, బిపిఎస్ ల దరఖాస్తులను త్వరగా క్లియర్ చేయాలన్నారు. నెహ్రూ నగర్ రైల్వే గేటు దగ్గర డ్రైన్ నిర్మాణ పనుల కోసం మార్కింగ్ జరిగిన ప్రాంతాల్లో ప్రభావితమయ్యే వారిలో అర్హులకు ప్రభుత్వ లే అవుట్లలో స్థలాలు కేటాయించాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. 3 వంతెనల దగ్గర డ్రైన్ ని పరిశీలించి, వర్షం నీరు నిల్వకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోనున్నామన్నారు. వసంతరాయపురం రోడ్ విస్తరణ గూర్చి అడిగి, పూర్తి నివేదిక ఇవ్వాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. ప్రజారోగ్య కార్యదర్శులు, అధికారులతో మాట్లాడుతూ ప్రజలు ఇంటి వద్దనే నూరు శాతం వ్యర్థాలను తడిపొడిగా వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్గించాలన్నారు. క్లస్టర్, హోమ్ కంపోస్ట్ తయారీని ప్రోత్సహించాలన్నారు. పన్ను వసూళ్లపై మాట్లాడుతూ సచివాలయం పరిధిలో నూరు శాతం పన్ను వసూళ్లు కావాల్సిందేనన్నారు. అడ్మిన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రత్యేక దృష్టితో పన్ను వసూళ్లు చేయాలన్నారు. పర్యటనలో సిపి రాంబాబు, డిసిపి సూరజ్, ఏసిపి రెహ్మాన్, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# శివరాత్రికి ఏర్పాట్లు సిద్ధం చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

ఆరోగ్యశాఖ, విద్యుత్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తుల భద్రత, రక్షణే ప్రాధాన్యత గా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలీస్ శాఖ సూచన మేరకు భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు, భారీకేడ్లు, సీసీ కెమెరాలు, దేవాదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్ల వద్ద నీడ కోసం ఏర్పాటు చేయాలని, క్రౌడ్ మేనేజ్మెంట్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. భక్తులకు అవసరమైన సురక్షితమైన తాగునీటి ఏర్పాట్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రసాదాలను పరీక్షించిన తరువాత మాత్రమే భక్తులకు పంపిణీ చేయాలని సూచించారు. సూచిక బోర్డులతో పాటు, నిరంతరం భక్తులకు సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ను , సీసీటీవీ కెమెరాలు మానిటరింగ్ కు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. విద్యుత్, అగ్నిమాపక శాఖ మార్గదర్శకాల ప్రకారం అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని, సంబందిత శాఖల అధికారులతో తనిఖీలు చేయించి సర్టిఫై చేయించాలన్నారు. దేవాలయాల వద్ద నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణకు సిబ్బందిని నియమించుకోవాలని, భక్తుల రద్దీకి అనుగుణంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. సామాన్య భక్తులకు ఇబ్బంది లేకుండా వీవీఐపీ దర్శనాలకు ఏర్పాట్లు చేయాలన్నారు. రథోత్సవాలు నిర్వహించే దేవాలయ అధికారులు ఆర్ అండ్ బీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పర్వదినం రోజు స్థానిక మండల మెజిస్ట్రేట్ లైన తహశీల్దార్లు, పోలీస్ అధికారులు దేవాలయాలు వద్ద అందుబాటులో ఉంటూ అన్ని ఏర్పాట్లును పర్యవేక్షించాలన్నారు. ఎక్కడా ఎటువంటి తోపులాటలు, తొక్కిసలాటలు, భక్తులను భయబ్రాంతులు చేసే సంఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, తెనాలి ఇంచార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, దేవాదాయశాఖ ఏసీ మాధవి పాల్గొన్నారు.

# అంకిత భావానికి అందిన అందలం

**మొదటి పేజీ తరువాయి**

గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు మృదుస్వభావిగా అందర్నీ కలుపుగోలుతనంగా ఉండే పూర్ణచంద్రరావు తెలుగుదేశం పార్టీలో అజాతశత్రువుగా మెలిగేవారు మాజీ మంత్రి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షులు దివంగత నేత జేఆర్ పుష్ప రాజ్ తో ఎంతో సాన్నిహితంగా ఉండేవారు అనంతరం పెదకాకాని మండలం తాడికొండ నియోజకవర్గం నుండి పొన్నూరు నియోజకవర్గానికి మారడంతో పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో తన ప్రయాణం కొనసాగిస్తున్నారు పార్టీ పట్ల పూర్ణచంద్రరావుకు ఉన్న విధేయతను గమనించిన నరేంద్ర కుమార్ పలుమార్లు ప్రత్యేకంగా అభినందించిన సందర్భాలు కూడా ఉన్నాయి పూర్ణచంద్రరావు కార్య దక్షతఅంకితభావానికి గుర్తింపుగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ గా ఎంపిక చేయడం పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో పాటు యావత్తు పెదకాకాని మండలం హర్షిస్తుంది ప్రతిసారి పెదకాకాని శివాలయం ట్రస్టు బోర్డు చైర్మన్ నియామకం పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు తలకు మించిన భారంగా మారుతూ ఉండేది కానీ ఈసారి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవి పూర్ణచంద్రరావుకు అని ప్రకటించగానే పోటీ లేకుండా ఏకగ్రీవంగా పార్టీ క్యాడర్ మొత్తం ఆమోదించటం మంచి పరిణామం ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ నా ప్రాణం నా ప్రయాణం తెలుగుదేశంతోనే అని అన్నారు నాపై విశ్వాసంతో నాకు ఈ అవకాశాన్ని కల్పించి ఇంతటి బృహత్తరమైన బాధ్యతను తనకు అప్పగించినందుకు పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి తోడ్పడతానని పేర్కొన్నారు తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

### ప్రభుత్వ కార్యాలయాల సర్వీస్ చార్జీలు

# వసూళ్లకు చర్యలు తీసుకోండి

**మొదటి పేజీ తరువాయి**

సిటిఆర్ఐ స్టేషన్ వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు 146 అసెస్మెంట్ల ద్వారా షుమారు రూ.37 కోట్లు సర్వీస్ చార్జీలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిల చెల్లింపుల సమన్వయం కోసం జిఎంసి డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులను డిపార్ట్మెంట్ల వారీగా కేటాయించాలని అదనపు కమిషనర్ కి తెలిపారు. ఆయా సంస్థలకు ఇప్పటికే డిమాండ్ నోటీసులు ఇచ్చామని, అందులో ఏమైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అవసరమైన వాటిని రీ అసెస్ చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అధికారులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాల వారీగా

# బూత్ లెవల్ వివరాలివ్వండి

**మొదటి పేజీ తరువాయి**

కార్యాలయంలోని అదనపు కమిషనర్ చాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఏజంట్లను నియమించుకొని వివరాలను తమకు అందించాలని కోరారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జరిగే సర్వేని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించి, సర్వే వేగవంతానికి సహకరించాలన్నారు. త్వరలో బిఎల్ఓలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంయుక్త సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్ఓ బి.శ్రీనివాసరావు, ఎన్.ఓంకార్ (తెలుగుదేశం), హెచ్.రామకృష్ణ (బిజెపి), డి.జాన్ బాబు (వైఎస్ఆర్సీపీ), సిహెచ్.వాసు, జి.మణికుమారి (బిఎస్పీ), తాతా సేవా కుమార్ (అమ్ ఆద్మీ పార్టీ), త్రినాద్ (జనసేన) పాల్గొన్నారు.

# 13 తేదీ నాటికి బాలల సంరక్షణాలయాలు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు అందించాలి

**– గడువు ముగిసిన తరువాత రిజిస్ట్రేషన్ లేని వాటిపై చట్టపరమైన చర్యలు**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పరిధిలో ఆదరణ మరియు సంరక్షణ అవసరమైన బాల బాలికలకు లేదా చట్టంతో విభేదించబడిన బాలలకు కోసం నిర్వహింపబడుతున్న అన్ని బాలల సంరక్షణాలయాలు బాలల న్యాయ (ఆదరణ & సంరక్షణ) చట్టం, 2015 నందలి సెక్షన్ 41 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కు చేసుకోవలసినదిగా జిల్లా బాలల పరిరక్షాణాధికారి, గుంటూరు మరియు జిల్లా పరివీక్షణాధికారి, బాలల సంక్షేమం, సంస్కరణ సేవలు & వీధి బాలల సంక్షేమం, గుంటూరు వారు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేయడమైనది. రిజిస్ట్రేషన్ కు అర్హత కలిగిన బాలల సంరక్షణాలయాలు ఫారం 27 లో దరఖాస్తు పూరించి, అవసరమైన పత్రాలు జత చేసి శ్రీయుత డైరెక్టర్, బాలల సంక్షేమం, సంస్కరణ సేవలు & వీధి బాలల సంక్షేమ శాఖ, విజయవాడ వారి పేరిట రూ 750/- లు డిమాండ్ డ్రాఫ్ట్ తీసి జిల్లా బాలల సంరక్షణ అధికారి వారి కార్యాలయం, గుంటూరు నందు లేదా జిల్లా పరివీక్షణాధికారి, బాలల సంక్షేమం, సంస్కరణ సేవలు & వీధి బాలల సంక్షేమం, గుంటూరు వారి కార్యాలయము నందు తేది.13-02-2026 లోపుగా సమర్పించవలసినదిగా తెలియజేయడమైనది. గడువు ముగిసిన తరువాత రిజిస్ట్రేషన్ లేకుండా ఏ సంస్థ కూడా బాలల సంరక్షణాలయముగా కొనసాగేందుకు అనుమతి లేదని, అటువంటి సంస్థల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేయడమైనది. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా బాలల సంరక్షణాలయాలలో ఉన్న పిల్లలకు సురక్షితమైన వాతావరణం, అవసరమైన సంరక్షణ, సంక్షేమ సేవలు అందుతున్నాయా లేదా నిర్ధారించబడుతున్నాదని తెలియజేయడమైనది. రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పూర్తి వివరాలు, అర్హతా ప్రమాణాలు, మార్గదర్శకాల కోసం జిల్లా బాలల సంరక్షణాధికారి వారి కార్యాలయము, మూడు బొమ్మల సెంటర్, నగరంపాలెం, గుంటూరు, సెల్ నెం. 8919162918 నందు మరియు ప్రొటెక్షన్ ఆఫీసర్ (ఇన్స్టిట్యూషనల్ కేర్), జిల్లా బాలల సంరక్షణాధికారి వారి కార్యాలయము, మూడు బొమ్మల సెంటర్, నగరంపాలెం, గుంటూరు, సెల్ నెం. 9440346410 నందు లేదా జిల్లా పరివీక్షణాధికారి, బాలల సంక్షేమం, సంస్కరణ సేవలు & వీధి బాలల సంక్షేమం, మహిళా ప్రాంగణం, నగరంపాలెం, గుంటూరు వారిని సెల్ నెం. 9912657999 నందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులపై సర్వేల భారం తగ్గించాలి

**– మరణించిన సచివాలయ ఉద్యోగుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి**

**– సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరకు ప్రభుత్వం చొరవ చూపాలి**

**– ఏపీ గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య**

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు (స్వర్ణ గ్రామ,స్వర్ణ వార్డు) సచివాలయ ఉద్యోగులపై సర్వేల భారం తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. ఈ సందర్భంగా సమాఖ్య గౌరవ అధ్యక్షుడు ఏవి నాగేశ్వరరావు, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె అనురాధ, ఎం.గురుస్వామి మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు రోజురోజుకు సర్వేల భారం వెంటనే తగ్గించాలని, ఈ విధంగా రోజురోజుకు పెరుగుతున్న సర్వేల వల్ల ఒకే రోజు రెండు, మూడు సర్వేలు ఒకే సమయంలో చేయాలని అధికారులు అదేశాలు ఇవ్వడంతో ఉద్యోగులు పనిభారంతో ఒత్తిడికి గురై గత మూడు నెలల నుంచి సగటున రోజుకు ఒకరు చొప్పున ఉద్యోగులు మరణిస్తున్నప్పటికి సర్వేల భారం రోజురోజుకు మరింత పెరుగుతుందే తప్ప తగ్గడం లేదని దీనివల్ల రోజుకో ఉద్యోగి ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సచివాలయ ఉద్యోగులకు సర్వేల భారం తగ్గించి మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు సహాయం అందించి వారి వారసులకు తక్షణమే ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రోజు నుండి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ వాటిని పక్కనపెట్టి రోజురోజుకు ఉద్యోగులపై సర్వేల భారాన్ని పెంచడం కక్షపూరితంగా ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులపై సర్వేల భారం తగ్గించి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరిని వారి యొక్క మాతృశాఖలకు అప్పజెప్పి, నిర్ధిష్ట ప్రమోషన్ ఛానల్ ప్రకటించాలన్నారు. అన్ని శాఖల ఉద్యోగుల యొక్క సీనియారిటీ జాబితాను ప్రకటించి అర్హులైన వారికి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలి.గత ప్రభుత్వంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఆలస్యంగా జరపడం వల్ల నష్టపోయిన 9నెలల వేతనాలను అరియర్స్ రూపంలో వెంటనే చెల్లించాలని తెలిపారు.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల యొక్క జాయినింగ్ తేదీ నుండి సర్వీసును లెక్కించి ఇవ్వవలసిన నొషన్ ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలని,గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్ల విధివిధానాల కోరకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశం వెంటనే మరోసారి నిర్వహించి ప్రమోషన్ ఛానల్ ను వెంటనే ప్రకటించాలని, గతంలో ఇంటింటి సర్వే తప్పనిసరి చేస్తూ జారీ చేసిన జీవో నెం.11 సవరించి అత్యవసర సమయంలో మాత్రమే ఇంటింటి సర్వే తప్పనిసరి చేస్తూ సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

## మాజీ సీఎం జగన్ ప్రతిపక్ష హోదా అడగడం సిగ్గుచేటు – టీడీపీ నాయకులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** జంగల్ ప్రభుత్వమంటే గత ఐదు ఏళ్లలో జగన్ సారధ్యంలో ఉన్నదేనని పట్టణ టీడీపీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ ఎద్దేవా చేశారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఖుద్దూస్ మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా ఇవ్వండని జగన్ చిన్నపిల్లలు చాక్లెట్ కోసం ఏడ్చినట్టు ప్రతీ సారి అడగడం సిగ్గుచేటని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధ్యక్షుడికి ప్రతిపక్ష హోదా ఎప్పుడూ వస్తుందో కూడా తెలియక పోవడం అవివేకమని అన్నారు. సభాపతి ఏఐ ఆధారిత హాజరు విధానాన్ని ప్రవేశపెట్టడంతో 11 మందితో శాసన సభకు వచ్చారని లేకుంటే గతంలో మాదిరిగా సంతకం చేసి వెళ్లిపోయేవారని ఆరోపించారు. ప్రతిపక్ష హోదా ఉంటేనే ప్రజా సమస్యలు మాట్లాడతారా లేకుంటే మాట్లాడారా అని ప్రశ్నించారు. జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పట్టని జగన్ అభివృద్ధి గురించి, సంక్షేమం గురించి మాట్లాడడం విడ్డూరమన్నారు. చిత్త శుద్ధి ఉంటే సభలో ప్రజా సమస్యలు లేవనెత్తి ప్రజలకు మేలు జరిగేలా వ్యవహరించాలని హితవు పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ కేసన కోటేశ్వరరావు, వసంతం అశోక వర్ధన, తెనాలి మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, మల్లవరపు విజయ్, కన్నయ్య, ముళ్ళపూడి వెంకట్, సురేష్, అజీజ్, కటేవరం గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు5

## ఏపీ విఆర్వో అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**తహసీల్దార్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విఆర్వో అసోసియేషన్ 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ డైరీలను తహసీల్దార్ నగేష్ ఆవిష్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బాల వెంకటేష్, ఆర్ఐ ఆంజనేయులు, మండల విఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు హుస్సేన్, విఆర్వోలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు విఆర్వోల సేవలను అభినందించి, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.

# తృప్తి క్యాంటీన్ ఏర్పాటులో వివాదం

**– శాశ్వత షెడ్డు తొలగింపును అడ్డుకున్న నిర్వాహకులు**

**– అధికారులు, నిర్వాహకులు మధ్య వాగ్వాదం**



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలో తృప్తి క్యాంటీన్ వద్ద అనధికారికంగా ఏర్పాటు చేసిన జింక్ పోల్స్, పరదా తొలగింపుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. వాటిని తొలగిస్తే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని నిర్వాహకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తృప్తి క్యాంటీన్ నిర్వాహకురాలికి అధికారపార్టీ అండదండలు ఉండడంతో అధికారులు అక్కడనుండి వెళ్లిపోయారు. బుధవారం జరిగిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలన్నా ఉద్దేశంతో ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను నూతనంగా ఏర్పాటు చేసేందుకు అనుమతించింది. ఇందులో భాగంగా తెనాలి పట్టణంలోని నందులపేటకు చెందిన జాగృతి సంఘం నిర్వాహకురాలు నాగలక్ష్మికి బుర్రిపాలెం రోడ్డులోని పాత రత్నా టాకీస్ వద్ద తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు మున్సిపల్ అధికారులను అనుమతి కోరింది. కూటమి ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండడంతో రోడ్డుపక్కన స్థలం కేటాయించారు. దీంతో ఐడీబీఐ బ్యాంకులో రూ. 13.70 లక్షల రుణం తీసుకుని కంటైనర్ ఏర్పాటు చేసుకున్నారు. దీన్ని ప్రారంభించి ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కంటైనర్ వద్ద శాశ్వతంగా షెడ్డు ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు ఎటువంటి షెడ్డు నిర్మించవద్దని సూచించారు. అయితే తృప్తి క్యాంటీన్ నిర్వాహకులు మంగళవారం రాత్రి జింక్ పైపులు ఏర్పాటు చేసి వాటిపైన పరదా వేశారు. విషయం తెలుసుకున్న కమీషనర్ వెంటనే వాటిని తొలగించాలని టౌన్ ప్లానింగ్, మెప్మా, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.



టూ టౌన్ పోలీసుల సహకారంతో మున్సిపల్ అధికారులు అక్కడకి చేరుకుని షెడ్డు కోసం ఏర్పాటు చేసిన పైపులు, పరదా తొలగించాలని లేనిపక్షంలో రూ. 50 వేలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. దీంతో తృప్తి క్యాంటీన్ నిర్వాహకురాలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ బాటిల్ తో అధికారులను బెదిరించారు. ఆమె కుటుంబ సభ్యులు తమ పార్టీ అధికారంలో ఉందని మీ అంతు తేలుస్తామని అధికారులను బెదిరించారు. అధికారులపై దుర్భాషలాడుతూ ఎలా తొలగిస్తారో చూస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. కమీషనర్ ఇక్కడకు రావాలని డిమాండ్ చేశారు. తాము కమీషనర్ తో మాట్లాడతామని క్యాంటీన్ నిర్వాహకులు చెప్పడంతో అధికారులు అక్కడ నుండి వెనుదిరిగారు. దీనిపై కమీషనర్ అప్పలనాయుడు స్పందిస్తూ అక్కడ నిర్మించిన పైపులు, పరదాలు తొలగించాలని నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. వాటిని సకాలంలో తొలగించకపోతే తామే తొలగిస్తామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా రాత్రి సమయంలో శాశ్వితంగా ఏర్పాటు చేసిన షెడ్డు పైపులు, పరదాలను మున్సిపల్ అధికారులు తొలగించినట్లు సమాచారం. మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, ఏసీపీ వాణి, మెప్మా సీఎంఎం విజయ, ఏఈ సునీల్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

**తెనాలి, మేజర్ న్యూస్:** శివరాత్రి పండుగ ఏర్పాట్లపై స్థానిక గంగానమ్మపేట లోని రామేశ్వరస్వామి దేవస్థానం (పాత శివాలయం) లో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో దేవాలయం ఈవో రమణ కుమారి, మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడు, తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ, టూ టౌన్ సీఐ రాములు నాయక్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. శివరాత్రి సందర్భంగా జరుగనున్న రథయాత్ర ఏర్పాట్లు పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఆ ప్రాంతంలో పర్యటించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. సమావేశంలో మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు, ఏ ఈ లు ఆంజనేయరాజు, జానీ భాష, సానిటరీ ఇన్స్పెక్టర్ టీవీఎస్ ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన బాధితుల కు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు .గ్రామానికి చెందిన షేక్ రేష్మ కు లక్ష ఒక వెయ్యి 642 రూపాయలు,సయ్యద్ రహీమున్నీసా కు 55, 700 రూపాయల చెక్కులను బాధితులు ఇంటికి వెళ్లి అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . చెక్కులను అందజేసిన టిడిపి నాయకులు గూడూరు వెంకటరావు, వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,వల్లూరు నరసింహ రావు, హర్ష, భాష, ఫిరోజ్ ,కరిముల్లా తదితరులు పాల్గొన్నారు..

## కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు సమ్మె

**– నేడు జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి**

**– సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు**



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్** :కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్, ఏ ఐ ఏ ఆర్ ఎల్ ఏ.నాయకులు లోకం భాస్కర్ రావు పిలుపునిచ్చారు. నేడే జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మెను జయప్రదం చేయాలని లోకం భాస్కరరావు పిలుపునిచ్చారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకి పరీక్షా సామగ్రి పంపిణీ




**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో నన్నపనేని సీతారామయ్య సర్వస్తమ్మ మున్సిపల్ హైస్కూల్ లో పదో తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్షకు సంబంధించిన సామాగ్రి బహుకరించారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ పరీక్షా సామాగ్రిని సమకూర్చారు. స్కూలు ప్రధానోపాధ్యాయిని శాఖమూరి రాజ్యలక్ష్మి అధ్యక్షుతన జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ ఈదర శ్రీనివాసరావు, ప్రెసిడెంట్, ఎలెక్ట్ గుమ్మడి సరోజ్ బాబు ప్రసాద్, సెక్రటరీ ఎలెక్ట్ మల్లాది అర్జున్, రీజనల్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం, ఆలపాటి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు. పరీక్షల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ ట్యాబ్ బహుమతిగా ఇస్తానని, పట్టణ ప్రథమ స్థానంలో నిలిచిన వారికి రూ.5000 బహుమతిగా ఇచ్చేందుకు రీజనల్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం లు ముందుకు వచ్చారు.

## రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన



**తెనాలి మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ను పురస్కరించుకుని స్థానిక రామలింగేశ్వర పేటలోని చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ తోట రాఘవరావు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. వాహనం నడిపే సమయంలో సరైన ధ్రువీకరణ పత్రాలు కల్గిఉండాలని సూచించారు. లేకుంటే జరిమానా విధిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి కళ్యాణోత్సవం



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని సారంగపల్లి అగ్రహారం లో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ సమేతుడైన గోపయ్య స్వామి వారి కళ్యాణోత్సవము బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణ క్రతువులో విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం రక్షాబంధన మధుపర్కం కన్యాదానం యజ్ఞోపవీతం జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ అక్షతారోపణం బ్రహ్మముడితో స్వామి వారి కళ్యాణాన్ని గ్రామ పురోహితులు జానపాటి సీతారామశర్మ వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో దేవాలయం మారు మోగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం ను స్వీకరించారు ఈ కార్యక్రమములో దేవాలయం అభివృద్ధి కమిటీ, గ్రామ భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉబరైజెషన్ సర్వీస్ యాప్ పై అవగాహన సదస్సు



**తెనాలి మేజర్ న్యూస్ :** ఉబరైజేషన్ అనగా క్యాబ్ తరహా డ్రోన్ లను బుకింగ్ చేసుకునే సదుపాయం అని రైతులు ఎవరైనా ఉబరైజేషన్ యాప్ ద్వారా ఎక్కడ నుంచైనా బుకింగ్ చేసుకునే సదుపాయం ఉన్నదని ఇంచార్జ్ ఏడిఏ ఆర్ విజయబాబు పేర్కొన్నారు. యాప్ ద్వారా సమస్యతో పాటు ఖర్చు ఆదా అవుతుందన్నారు. రైతులు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా వివిధ యంత్ర పరికరాలైన హార్వెస్టర్లు ట్రాక్టర్లు డ్రోన్లు తదితర పరికరాలను సర్వీస్ కొరకు అభ్యర్థన పెట్టుకోవచ్చని తద్వారా రైతులు వాటి సర్వీసులను పొందవచ్చునని చెప్పారు. తెనాలి మండల వ్యవసాయ అధికారి సుధీర్ బాబు మాట్లాడుతూ రైతులందరూ ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా వివిధ రకాలైన ఈ పంట నమోదు, ఒబెరైజేషన్ ప్రోగ్రాం కొరకు సర్వీస్ అభ్యర్థన చేసుకోవచ్చునని తెలిపారు. రైతులే స్వయంగా పంట నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్క రైతు కూడా ఈ పంట నమోదుకు ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ఇన్స్టాల్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొల్లిపర మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి మురళి, సర్వీస్ ప్రొవైడర్స్, నందివెలుగు డ్రోన్ గ్రూప్ సభ్యులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి ఎడ్ల బల్ల ప్రదర్శన పోటీలకు

### – ఎమ్మెల్యే యరపతినేని రాక



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం మాచవరం గ్రామంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి 21వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి ఎడ్డబల ప్రదర్శన పోటీలకు గురువారం గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బడి గుంచల వెంకటేశ్వర్లు తెలిపారు. శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి దేవాలయం కమిటీ సభ్యులు, కాకతీయ యూత్ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రానున్నట్లు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి వారి కళ్యాణ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.

# బస్ స్టేషన్ తనిఖీ చేసిన కలెక్టర్

### కనీస అవసరాలు మెరుగుపరచాలని ఆదేశం




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆర్.టి.సి బస్ స్టేషన్ లో కనీస అవసరాలు గణనీయంగా మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. గుంటూరు ఆర్.టి.సి బస్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ ద్వారా నిర్వహిస్తున్న పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ స్థాయిలో ప్రజల సంతృప్త స్థాయిలో ఆశాజనకంగా లేకపోవడంపై జిల్లా కలెక్టర్ తనిఖీలు చేపట్టారు. మరుగుదొడ్లు, తాగునీటి ప్రదేశాలు, దుకాణాలు వద్ద నేరుగా వెళ్లి టీ, వాటర్ బాటిల్స్ తదితర అన్ని రకాల సామాగ్రి విక్రయాలు, కొనుగోలు తనిఖీ చేశారు. ప్రయాణీకులతో ముఖాముఖి మాట్లాడారు. మరుగుదొడ్లు, తాగునీటి ప్రదేశాల్లో పరిశుభ్రత పట్ల ప్రశ్నించారు. బస్ స్టేషన్ లోన, బయట పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, తాగు నీటి ప్రదేశాలు వద్ద ఆహ్లాదకరంగా ఉండాలని స్పష్టం చేశారు. తాగు నీటి ప్రదేశాలు వద్ద మంచి వాతావరణం లేకపోతే పరిశుద్ధమైన నీటిని సరఫరా చేసినా ప్రజల్లో విశ్వాసం కలగదన్నారు. తాగు నీటి ప్రదేశాలు, మరుగుదొడ్లను ప్రతి రోజూ పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రతి తాగునీటి టేప్ పని చేయాలని, శుభ్రతకు నిలయాలుగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ రోజూ వేల మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తారని అటువంటి ప్రదేశంలో ఆహార నాణ్యత, పానీయాల నాణ్యత, ధరలు, మరుగుదొడ్లు నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు. బస్ స్టేషన్ నిర్వహణ ఉద్యోగి అంకితభావానికి నిదర్శనంగా ఉంటుందని అన్నారు. ప్రజల సానుకూల దృక్పథం పెరగాలని స్పష్టం చేశారు. అప్పుడే మరింత మంది ప్రయాణీకులు పెరిగి ఆక్యుపెన్సీ రేట్ పెరుగుతుందని, ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి జి.సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు మెలుకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు

## మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** నీటి యజమాన్యం లో రైతులు మె ళ కువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు అన్నారు. దుగ్గిరాల మండలంలో మొక్కజొన్న పెసర. పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మొక్కజొన్న పంటకు నీటిని సమృద్ధిగా అందించాలని, నీరు సకాలంలో అందకపోతే దిగుబడి తగ్గుతుందని తెలిపారు. వ్యవసాయ యంత్ర పరికరాల ఊబరైజేషన్ ప్రక్రియలో భాగంగా రైతులు స్వయంగా తమకు దగ్గర్లో ఉన్న సర్వీస్ ప్రోవైడర్స్ నుండి డ్రోన్ ట్రాక్టర్ విత్తన గొర్రు తైవాన్ స్ప్రేయర్ మొదలు వాటిని పొందవచ్చునని, రైతు మొబైల్ యాప్ ద్వారా ఈ సేవలను వినియోగించుకోవచ్చని విజయబాబు తెలిపారు. సాంకేతికత పరిస్థితి మెరుగవ్వడం వలన రైతులకు సకాలంలో పంట యాజమాన్యం చేసుకోగలర నీ యంత్ర పరికరాలు కలిగిన రైతులకు అదనపు ఆదాయం సమ కూ రుతుందన్నారు. ఈ ఓబలైజేషన్ నమోదు సులువుగా చేసుకోవచ్చని, మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరని కోరారు. రైతులకు వ్యవసాయ అనుబంధ శాఖల నుంచి ఎటువంటి లబ్ధి పొందాలన్న రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయాలని విజయబాబు తెలియజేశారు. విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కోసం సమీప రైతు సేవా కేంద్రాల్లో సందర్శించవలసిందిగా తెలిపారు. దుగ్గిరాల మండలంలో 2215 మంది రైతులు ప్రధానమంత్రి కిసాన్ సామాన్ నిధి పథకం కింద లబ్ధిదారులు భూ ఆధార్ నమోదు చేసుకోవాల్సిన ఉందని, సొంత భూమి కలిగిన ప్రతి రైతు తన విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు. చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ విజయబాబు, విస్తరణ అధికారి ఎం ఆదిలక్ష్మి, వ్యవసాయ, ఉద్యాన శాఖల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఆర్జేసీ ఘటనపై కలెక్టర్ ఆరా..!




- కళాశాలను సందర్శించిన ఉన్నతాధికారులు
- కళాశాలలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టిన గురజాల ఆర్డీవో మురళి, ఏపీఆర్ఈఐఎస్ ఆర్డీఎస్ డా॥ రఘునాథ్
- బాధ్యతయుతంగా వ్యవహరించాలంటూ ప్రిన్సిపల్, అధ్యాపకులకు ఆదేశాలు జారీ
- విద్యార్థులకు భరోసా కల్పించిన అధికారులు

**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల మండలం నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీలో గత సోమవారం రాత్రి జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య జరిగిన ఘటనపై పల్నాడుజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆరా తీశారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తారాస్థాయిలో రాళ్ళతో దాడి చేసుకున్న ఘటన సంచలనం సృష్టించింది. ఈ దాడిలో ముగ్గురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా, మరి కొంతమంది విద్యార్థులకు గాయాలయ్యాయి. అయితే ఈ విషయంపై కలెక్టర్ ఆదేశాల మేరకు గురజాల ఆర్డీవో మురళి, మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్ బుధవారం కళాశాలను సందర్శించి క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. అలాగే సంబంధిత ఏపీఆర్ఈఐఎస్ సొసైటీ నుంచి ఆర్డీఎస్ డా॥ రఘునాథ్ ఆకస్మికంగా కళాశాలను సందర్శించి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఉన్నతాధికారులు స్థానిక కళాశాల ప్రిన్సిపల్ నూతక్కి సరోజినీ, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బందితో పలు విషయాలపై చర్చించి ఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు. కళాశాలలో ప్రిన్సిపల్, అధ్యాపకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. అనంతరం కళాశాల ప్రాంగణాన్ని సందర్శించి గాయాలపాలైన విద్యార్థులను పరామర్శించారు. ఘటన జరిగిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఫేర్వెల్ పార్టీలో జరిగిన ఓ చిన్న వివాదం విద్యార్థుల మధ్య ఘర్షణకు దారితీసిందన్నారు. ఘర్షణ దగ్గర కారణాలను సంబంధిత ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు కళాశాలలో జరగడం ఎంతో దురదృష్టకరమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఘటనకు గల నివేదికను కలెక్టర్ కు తెలియజేస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులకు మరొక్కసారి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.తధానంతరం ఇంటర్ పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులందరూ ఏకాగ్రతతో చదివి పరీక్షలకు సన్నద్ధం అవ్వాలన్నారు. విద్యార్థులందరికీ తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. వారి వెంట స్థానిక ఏఎస్ఐ సోమయ్య, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.


# 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

## మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన మహిళలు




**మంగళగిరి మేజర్ న్యూస్ :** మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు బుధవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 77వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుట్టు మిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రతి మహిళ కుట్టులో వృత్తి నైపుణ్యం పెంచుకుంటే మరింత ఉపాధి పొందవచ్చన్నారు. మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం తగిన ప్రణాళికతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి, విజయమూరి ఆషాబాల, మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు రావుల శిరీష రెడ్డి, అంగన్వాడి సెల్ నియోజకవర్గ కమిటీ సభ్యులు టి.శివకోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అన్నే సూర్యాజీ రావు కన్నుమూత



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరానికి చెందిన చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ అన్నే సూర్యాజీరావు (76) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన అకస్మిక మరణం మంగళగిరి పట్టణాన్ని విషాదంలో ముంచింది. వైద్య సేవల ద్వారా ప్రజల్లో మంచి పేరు సంపాదించిన ఆయన, నిరుపేదలకు సేవ చేయడంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. డాక్టర్ సూర్యజీ రావు మృతి వార్త తెలుసుకున్న వెంటనే పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యవర్గ ప్రముఖులు, సామాజిక నాయకులు ఆయన నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పట్టణంలో ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మృతి వైద్య రంగానికి తీరని లోటుగా పలువురు అభిప్రాయపడ్డారు. డాక్టర్ సూర్యజీ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ పరిశోధకుడికి పీహెచ్‌డీ పట్టా




**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌లో పరిశోధన చేస్తున్న గోపిశెట్టి యలమంద బాబుకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసిందని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇన్నోవేటివ్ వెయిటింగ్ అండ్ ర్యాంకింగ్ మెథడ్స్ ఫర్ మల్టీక్రైటీరియా డెసిషన్ మేకింగ్ యూజింగ్ స్టాటిస్టికల్ టెక్నిక్స్ టు ఎన్‌హాన్స్ డెసిషన్ మేకింగ్" అనే అంశంపై గోపిశెట్టి యలమంద బాబు పరిశోధన చేపట్టారని తెలిపారు. ఈ పరిశోధన బహుళ ప్రమాణాల ఆధారంగా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో గణాంక పద్ధతుల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా మార్చే దిశగా కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ పరిశోధనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని మేథమ్యాటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. హనుమంత్ రావు గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. అకడమిక్ పరిశోధనలో నాణ్యత, వినూత్న ఆలోచనలు, విశ్లేషణాత్మక దృక్పథం కలయికతో ఈ పరిశోధన సాగిందని వైస్ చాన్స్‌లర్ ప్రశంసించారు.

డాక్టరేట్ పట్టా సాధించిన గోపిశెట్టి యలమంద బాబును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ ఇంచర్జి వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# మార్చి 1 న ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలను మార్చి 1వ తేదీన నిర్వహించనున్నట్లు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ,, ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి సిహెచ్.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణకు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్ ని ఎన్నికల అధికారిగా మేయర్ కోవెలమూడి రవీంద్ర బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్, ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ఈ నెల 12న అర్హులైన ఓటర్ల జాబితాని స్టేడియంలో ఏర్పాటు చేస్తామని, 13న ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీకి గత కొన్నిఏళ్లుగా పాలక వర్గ ఎన్నికలు జరగలేదని, ఎన్నికల నిర్వహణకు ఈ నెల 10వ తేదీన నగర మేయర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో చైర్మన్, కమిషనర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించి, మార్చి 1 వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించామన్నారు. ఎన్నికలలో 8 మంది సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని వారిలో 1 వైస్ ప్రెసిడెంట్, 1 సెక్రటరీ, 1 జాయింట్ సెక్రటరీ, 1 ట్రెజరర్, నలుగురు (2 పురుషులు + 2 స్త్రీలు) ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎన్నికకు ఎలక్షన్ నిర్వహించుట జరుగుతుందన్నారు.

# చేనేతల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య





**మంగళగిరి మేజర్ న్యూస్ :** చేనేతను అన్ని విధాలుగా ఆదుకోవడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. బుధవారం నగరంలోని రాజీవ్ గృహ కల్పరోడ్ రజక కమ్యూనిటీ హాల్ లో జరిగిన డయింగ్ అద్దకం శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజయవాడ వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహూ మాట్లాడుతూ విజయవాడ చేనేత సేవా కేంద్రం ద్వారా కార్మిక కుటుంబాల లోని చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు రెండు లక్షల వరకు రుణాలను అందించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. శిక్షణా శిబిరం 15 రోజులు పాటు కొనసాగుతుందని 20 మంది చేనేత కార్మికులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారని వారికి రోజుకి 300 రూపాయలు వారికి స్టైఫండ్ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యురాలు శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సాయి ప్రసాద్, వీవర్ సర్వీస్ సెంటర్ సూపరెంటెంట్ సబ్బ ఢిల్లీ బాబు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు,తెలుగుదేశం పార్టీ నాయకులు వంగర లక్ష్మయ్య, వంగర హనుమాన్, పట్టణ బిజెపి అధ్యక్షులు నాగేశ్వరరావు, పొట్లబోతుని లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2,50,403 ల విలువైన సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడిలో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఎల్ఓసి చెక్కును మంత్రి నారా లోకేష్ చొరవతో టీడీపీ నాయకులు పంపిణీ చేశారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ సహాయం అందిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఎల్వోసీ చెక్కును బొక్క నాగరాజు కి రూ.2,50,403 చెక్కును అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఈ ఆర్థిక సహాయం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతోందని టీడీపీ నాయకులు తెలిపారు. చెక్కులు అందుకున్న బాధిత కుటుంబం సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.చెక్కును అందజేసినవారి లో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, కొడవలి ఆనంద్, పత్రా శ్రీనివాసరావు, జాలాది సందీప్, కాకర్లమూడి సారంగపాణి, జవ్వాది శ్రీను, అందుగుల అబ్రహాం, మందపాటి బాబూరావు, కొమ్ము శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అన్నక్యాంటీన్లలో శుభ్రత పాటించాలి : నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అన్నక్యాంటీన్ల పరిసరాల్లో వినియోగంలో లేని వస్తువులను తొలగించి, శుభ్రత పాటించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం ఐడి హాస్పిటల్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వినియోగించని వస్తువులను తొలగించాలన్నారు. ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి, ఆహార నాణ్యత, రుచిపై అడిగి తెలుసుకొని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయడానికి ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పుణ్యతిథి





**గుంటూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతాపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన గుంటూరు తూర్పు ఏడవ మండల అధ్యక్షులు మల్లాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ నిర్మాత అయినటువంటి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ పుణ్య తిధి (వర్ధంతి) కార్యక్రమం స్థానిక చలమయ్య కాలేజీ నందు జరిగింది. ముఖ్యఅతిథిగా భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు ముందుగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈసందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతినిత్యం ఏకాత్మత మానవతావాదం గురించి ఆలోచించేవారని వారు చాలా నిరాడంబరమైన జీవితం కొనసాగించే వారన్నారు. జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన అంత్యోదయ సూత్రం సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే నిజమైన అభివృద్ధి అని తెలియజేస్తుంది. ఆయన ఆలోచనలు నేటికీ దేశ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ స్పైసెస్ బోర్డ్ డైరెక్టర్ కెవి సుబ్బారావు, సాధు రామకృష్ణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి కుమార్ గౌడ్ రాష్ట్ర పబ్లిసిటీ లిటరేచర్ పాలపాటి రవికుమార్ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈదర శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు నేరెళ్ల మాధవరావు జిల్లా ప్రధాన కార్యదర్శిలు దేసు సత్యనారాయణ భజరంగ్ రామకృష్ణ తోట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు మేరీ సరోజిని వాసుదేవ నాయుడు కార్యదర్శులు నారాయణరెడ్డి జిల్లా కోశాధికారి రమణ, కార్యాలయ కార్యదర్శి కుందూరు నాగేశ్వరరావు జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు డాక్టర్ రాధామాధవి ఎస్సిమోర్చా అధ్యక్షులు ధారా అంబేద్కర జిల్లా యువమోర్చా నాయకులు యశ్వంత్ మిర్చియార్డ్ డైరెక్టర్ శ్రావణ కుమారి మైనార్టీ నాయకులు రఫీ, రషీద్ రాజేష్ నాయుడు, రావూరు లక్ష్మీనారాయణ శాస్త్రి, నందకిషోర్, కారంశెట్టి రమేష్, జగదీష్, మాధవరెడ్డి మండల నాయకులు సూరజ్, సాధుసాయి ఘంటసాల సురేష్, కొల్లిపర వెంకటేశ్వరరావు ఏలూరి ఆనంద్ నిక్కం సాయి, చెక్క హరినాథ్ మారేమల్ల కైద్యోతన తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా పల్నాడు జిల్లా ఇన్చార్జిగా మోతే శేషగిరిరావు



**గుంటూరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీలో 13 సంవత్సరములుగా క్రియాశీలకంగా గుంటూరు జిల్లా పరిధిలో మోతే వెంకట శేషగిరిరావు వివిధ కీలక బాధ్యతలను నిర్వహించారు. నాగార్జున యూనివర్శిటీలో యం.బి.ఏ. చేశారు. ప్రస్తుతం. బిజెపి ఒబిసి మోర్చా పల్నాడు జిల్లా ఇంఛార్జిగా నియమితులైనారు. నమ్మకం వుంచి నియమించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీ శ్రీనివాస్ కి, గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకి నియామకమునకు సహకరించిన సీనియర్లకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ అప్పగించిన పనిని శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**నరసరావుపేట మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం నల్లగార్లపాడు గ్రామంలో తృటిలో ప్రమాదం తప్పింది. అధిక వేగంతో వచ్చిన ఇసుక లారీ స్కూల్ బస్సును ఢీకొట్టబోయి అదుపు తప్పి రోడ్డు పక్కన ముళ్లపదల్లోకి దూసుకెళ్లింది. స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని డ్రైవర్ మద్యం తాగి వాహనం నడిపాడని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్ లారీని అక్కడే వదిలి పరారయ్యాడు. బస్సులోని విద్యార్థులు ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# బృంగి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన మల్లేశ్వర స్వామి



**మంగళగిరి మేజర్ న్యూస్ :** నగరంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు బుధవారం రాత్రి మల్లేశ్వరుడు బృంగేశ్వర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పురవీధుల్లో నిర్వహించిన ఊరేగింపులో భక్తులు ఆయా కోడళ్ళలో స్వామివారిని దర్శించుకుని టెంకాయలు, హారతులు సమర్పించారు. బృంగేశ్వర వాహన ఉత్సవానికి నగరానికి చెందిన మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ, కృష్ణకుమారి దంపతులు, ఎల్ కే శర్మ, ఇందిరా దేవి దంపతులు కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి నామని గోపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ భోగి కోటేశ్వరరావు, తో పాటు పలువురు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.



# ఇప్పటం శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాటూరి నాగేశ్వరరావు

మంగళగిరి, మేజర్ న్యూస్: మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిపరిధి ఇప్పటం శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా కాటూరి నాగేశ్వరరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఈఓ మన్నే ఉమా మహేశ్వరరావు ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులతోనూ ప్రమాణం చేయించారు. అనంతరం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కాటూరి నాగేశ్వరరావు ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు శంకర్ శెట్టి పిచ్చయ్య, తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు తమ్మిశెట్టి జానకి దేవి, ఇప్పటం గ్రామ టీడీపీ అధ్యక్షులు జెముడిగాని రత్తయ్య, జనసేన



గ్రామ అధ్యక్షులు గాజుల రాంబాబు, గాజుల లక్ష్మి నారాయణ, పాగోలు సుబ్బారావు, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య కాట్రగడ్డ శివన్నారాయణ, గాజుల నగేష్, బెల్లం కొండ వెంకట నారాయణ, శంకర్ శెట్టి మల్లికార్జునరావు జెముడు గాని మహేంద్ర, వీరంకి వెంకట శివయ్య, మంచికలపూడి శ్రీనివాసరావు, ఇండ్ల పాణయ్య, లంకోతి నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని ఆటోనగర్‌లో గల ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపిఎంఎస్ఐడిసి) ప్రధాన కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపిఎంఎస్ఐడిసి చీఫ్ ఇంజనీర్ నెహ్రూ, జనరల్ మేనేజర్ ఓబుల నాయుడు పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను చైర్మన్ శ్రీనివాసరావు కట్ చేయగా అధికారులు, సిబ్బంది హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ అభివృద్ధి దిశగా ఆయన అందిస్తున్న దూరదృష్టి, సమర్థవంతమైన మార్గదర్శకత్వం, విలువైన సూచనలు, నిరంతర కృషిని ప్రశంసిస్తూ, ఆయన నాయకత్వంలో సంస్థ మరింత ప్రగతిపథంలో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వైద్య ఆరోగ్య రంగంలో కార్పొరేషన్ మరింత కీలక భూమిక పోషించేలా ప్రభుత్వం ద్వారా ఏపిఎంఎస్ఐడిసి కి అవసరమైన సహాయ సహకారాలు, నూతన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల విస్తరణకు మంజూరులు లభించేలా చర్యలు కొనసాగాలని అధికారులు ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఏపీఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... తన జన్మదినాన్ని ఆప్యాయంగా నిర్వహించినందుకు కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ అభివృద్ధి పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాభావంతో మరింత రెట్టింపు ఉత్సాహంతో, సమిష్టి కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఏపిఎంఎస్ఐడిసి కీలక పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ ఆశయాలను సాకారం చేసే దిశగా మరింత కీర్తి ప్రతిష్టలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.



# సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలి

## - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా






**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర ఏ2047లో భాగంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించుటకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ కార్యాలయంలో బుధవారం శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కీలక పనితీరు సూచికలను (ఖ్రా×లు) సాంకేతికత ఆధారిత పనితీరును పర్యవేక్షణ జరుగుతుందన్నారు. ఈ వ్యవస్థ సేవా బట్వాడాను మెరుగుపరచడానికి, జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి, ఆర్థిక వృద్ధిని పెంచడానికి, నెలవారీ, త్రైమాసిక, వార్షిక సమీక్షలకు కీలకంగా మారిందన్నారు. పారదర్శక మరియు జవాబుదారీ ప్రభుత్వాన్ని పెంపొందించడానికి "స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్" చొరవ కోసం రూపొందించిన అంశాన్ని గమనించి ప్రతీ శాఖ ఉత్తమ పనితీరుతో లక్ష్య సాధన చేయాలన్నారు. ఆర్థిక, సామాజిక కొలమానాలు, లాజిస్టిక్స్, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, మానిటరింగ్ మెకానిజం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లా, నియోజకవర్గం, గ్రామ-స్థాయి (రావ్రూ) యాక్షన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. డిజిటల్ ట్రాకింగ్ పెంచాలని, వ్యవసాయ ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించాలని తద్వారా కీలక పనితీరు సూచికలను మెరుగు పరచాలని, గుంటూరు జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శేషశ్రీ, శిక్షణ సమన్వయ అధికారులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస ప్రార్ధనలకు జియంసి ఏర్పాట్లు

## నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రంజాన్ ఉపవాస ప్రార్ధనలకు జియంసి నుండి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నగర పాలక సంస్థ అధికారులను ఆదేశించారు. బుధవారం మేయర్ ఛాంబర్ లో ఈ నెల 19 నుండి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాస ప్రార్ధనలలో ముస్లిం సోదరులకు ఇబ్బందులు లేకుండా చేపట్టాల్సిన చర్యల పై జియంసి అధికారులతో మేయర్ ఛాంబర్ లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని మసీదుల వద్ద ప్రత్యేకంగా పారిశుధ్య పనులు, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాట్లను త్వరితగతిన చేపట్టాలన్నారు. మసీదుల వద్ద రంజాన్ మాసం ముగింపు వరకు విద్యుత్ అంతరాయం రాకుండా, త్రాగునీటి యద్దడి లేకుండా చూడాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో వైద్య ఆరోగ్య విభాగం ద్వారా మెడికల్ క్యాంపుల ఏర్పాటు, జియంసి లో కంట్రోల్ ఏర్పాటు వంటి అంశాల పై కూడా ద్రుష్టి సారించాలని అధికారులకు సూచించారు. హలీం సెంటర్ల వద్ద కూడా పారిశుధ్యాన్ని పర్యవేక్షించాలని, రంజాన్ నెలను కూటమి ప్రభుత్వం, ప్రత్యేకించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారన్నారు. నెల రోజుల పాటు జరిగే ఉపవాస ప్రార్ధనల సమయంలో ముస్లిమేతరులు చిన్న చిన్న ఇబ్బందులు ఎదురైనా ముస్లింల మనోభావాలు దెబ్బతినకుండా వారికి సహకరించాలని కోరారు.

## రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోన్ సేవలు యాప్ ద్వారా బుక్ చేసుకునే అవకాశం

### - పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు.



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పంట సాగులో ప్రధానమైన సస్యరక్షణ, మందుల పిచికారికి ప్రభుత్వం రూపొందించిన ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్ అత్యంత ఉపయోగకరం కానుందని పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎం జగ్గారావు అన్నారు.బుధవారం మండలంలోని రెంటపాళ్ల గ్రామంలో ఆకస్మిక సందర్శన చేసి రైతు సేవా కేంద్రం లో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు ప్రస్తుతం అందిస్తున్న సేవలు పరిశీలించారు.ఈ సందర్శనలో జిల్లా వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ రైతులు డ్రోన్ల ద్వారా మందులు పిచికారి చేసుకొనుటకు ఈ యాప్ తో అవకాశం లభిస్తుంది. సెల్ ఫోన్లు క్యాబ్ లు, బైక్లు బుక్ చేసుకున్నట్లే రైతులు డ్రోన్ సేవలను బుక్ చేసుకునే విధానాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకు. సెల్ ఫోన్ నందు ప్లే స్టోర్ లోకి వెళ్లి ఉబెరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ అనే యాప్ డౌన్లోడ్ చేసుకుని కిసాన్ డ్రోన్ సేవలను పొందవచ్చుని తెలియజేశారు. తద్వారా కూలీల సమస్యను అధిగమించటం,సమయం, ఖర్చు ఆదా కలిసి వస్తుందని తెలియ జేశారు.

ప్రతి రైతు మీ గ్రామాల్లోనే రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఫార్మర్ రిజిస్టర్ యాప్ నందు రైతుల యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వారికి ఒక యూనిక్ ఐడి కేటాయింపు జరుగును అని తెలియజేశారు. యూనిక్ ఐడి పొందడం ద్వారా రైతులకు పిఎం కిసాన్ ఆర్థిక సహాయం ఇతర పంటల భీమా మరియు ఇతర వ్యవసాయ పథకాలకు సంబంధించిన లబ్ది చేకూరుతుందని తెలియజేశారు. రబీ సీజన్లో సాగు చేస్తునటువంటి శనగ, మొక్కజొన్న మరియు వరి, మిగిలిన పంటలను రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి , మక్కపాటి రామచంద్రయ్య, చెన్నమల్లు మోహన్ బాబు డి సి ఛైర్మన్, రెంటపాళ్ల, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

## కొత్తపేట సీఐ వీరయ్య చొరవతో పోగొట్టుకున్న నగదును తిరిగి అందజేత

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** కారులో మర్చిపోయిన రూ.2 లక్షల నగదును అంధ ఉపాధ్యాయునికి అందించిన కొత్తపేట పోలీసులు అంధ ఉపాధ్యాయానికి కొత్తపేట పోలీసులు అందించినట్లు తెలిపారు.పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, పేట సన్నిగండ్ల గ్రామానికి చెందిన పోట్ల లక్ష్మీనారాయణ అంధుడైన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంగళవారం తన తండ్రికి వైద్య చికిత్స నిమిత్తం నరసరావుపేట నుండి గుంటూరుకు కారులో వచ్చారు.సాయంత్రం సుమారు 4 గశీటలకు గుంటూరు వారి తోట 7వ లైన్ వద్ద కారులో దిగి ఆసుపత్రికి వెళ్లారు.ఈ సందర్భంగా తనతో తీసుకొచ్చిన రూ.2 లక్షల నగదు సంచిని కారులోనే మర్చిపోయారని తెలిపారు. నగదు కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురై కొత్తపేట పోలీసులను ఆశ్రయించారు. కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి ఆదేశాల మేరకు క్రైమ్ కానిస్టేబుళ్లు జనీభాష, దేగల కోటేశ్వరరావు, చుట్ల శ్రీనివాసరావు,దేవాలు వెంటనే స్పందించి ఘటనాస్థల పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను సుమారు 5 గంటల పాటు నిశితంగా పరిశీలించినట్లు తెలిపారు. కారు నంబర్ లేదా డ్రైవర్ వివరాలు లేకపోయినా, బాధితుడు దిగిన సమయాన్ని ఆధారంగా తీసుకుని వాహనాన్ని గుర్తించి అతని వద్ద నుండి రూ.2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గురువారం కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి ఆదేశాల మేరకు ఎస్సై హనుమంతురావు చేతుల మీదుగా నగదును బాధిత ఉపాధ్యాయునికి అందజేసినట్లు తెలిపారు. సకాలంలో స్పందించి నగదును వెతికి అందించిన కొత్తపేట పోలీసులకు ఉపాధ్యాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఏపీఆర్జేసీని సందర్శించిన ఎమ్మార్వో కిరణ్ కుమార్,ఎస్సై అశోక్




**మాచర్ల మేజర్ న్యూస్:** నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీలో గత సోమవారం రాత్రి విద్యార్థుల మధ్య జరిగిన సంఘటనపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాచర్ల ఎమ్మార్వో కిరణ్ కుమార్ మంగళవారం రాత్రి కళాశాలను సందర్శించారు.విజయపురిసౌత్ ఎస్ఐ అశోక్, సిబ్బందితో కలిసి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి ఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలో క్షేత్రస్థాయి పర్యటన చేసి విద్యార్థుల నుంచి పలు వివరాలు సేకరించారు. గాయాల పాలైన విద్యార్థులతో వారు ప్రత్యేకంగా మాట్లాడారు. దాడి జరగడానికి గల కారణాలు, వివరాలను తెలుసుకున్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ నూతక్కి సరోజిని, అధ్యాపకులను వేరువేరుగా విచారించారు. కళాశాలలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రిన్సిపల్, అధ్యాపకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. కళాశాలలో దాదాపు అర్ధరాత్రి 12 గంటల వరకు బస చేసి, విద్యార్థులకు మనోధైర్యం కల్పించారు. విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని తాము రక్షణ చర్యలు కల్పిస్తామని తెలిపారు. కళాశాలలో విద్యార్థులందరికీ పోలీస్ ప్రొటెక్షన్ కల్పిస్తున్నామని విద్యార్థులు ధైర్యంగా ఉండాలన్నారు. వారి వెంట ఆర్ఐ అనిల్ కుమార్, వీఆర్వో రవికుమార్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## మంగళగిరి జాతీయ రహదారిపై కారు దగ్ధం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని జాతీయ రహదారిపై ఓ కారు దగ్ధమైన ఘటన చోటు చేసుకుంది. సేకరించిన వివరాల మేరకు... జగ్గయ్యపేటలో కెనరా బ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తున్న రాజేష్ బుధవారం రాత్రి గుంటూరు నుంచి విజయవాడ వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యలోని బీసీవై కార్యాలయం వద్ద కు వచ్చేసరికి కారులో నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో కారు డ్రైవింగ్ చేస్తున్న రాజేష్ గమనించి వెంటనే కారు దిగి బయటకు వచ్చాడు. కొద్దిసేపటికి మంటలు భారీగా వ్యాపించాయి. సమాచారం అందుకున్న మంగళగిరి అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే కారు అగ్నికి కాలి బూడిదైంది. కారులో వైర్లు షార్ట్ సర్క్యూట్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

## ఉరి వేసుకొని యువతిమృతి



**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** ఉరి వేసుకుని యువతి మృతి చెందిన సంఘటన మేడికొండూరు మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్లో బుధవారం చోటు చేసుకుంది. మేడికొండూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సత్తెనపల్లి మండలం గర్నెపూడి గ్రామానికి చెందిన కాశీ మాల మెరిసి(18) గత కొన్ని రోజులుగా జంక్షన్లోని సాయిబాబా మందిరం పక్కన ఉన్న ఒక కిరాణా దుకాణంలో పనిచేస్తుంది. ఎప్పటిలాగే ఉదయం పనికి వచ్చిన మెరిసి మధ్యాహ్న సమయంలో కాలకృత్యాలకు అని బాత్రూం కు వెళ్లి ఎంతసేపటికి బయటకు రాలేదు. ఎంతసేపటికి బయటకు రాకపోవడంతో దుకాణ యజమానుదారుడు నాదెండ్ల రవినాథ్ అక్కడికి వెళ్లి ఎంతసేపటికి కేకలు పెట్టిన ఆమె ఎటువంటి స్పందన రాకపోవడంతో బాత్రూం తలుపులు పగలగొట్టాడు. బాత్రూంలో మెరిసి తన చున్నీతో ఉరివేసుకొని ఉండటాన్ని గమనించిన రవి చున్నీ తీసివేసి కిందకు దించి పడుకోబెట్టాడు. అప్పటికే మృతి చెందిన నట్లు గమనించిన రవి విషయాన్ని మేడికొండూరు పోలీసులకు తెలియజేశారు. మేడికొండూరు పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.